# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 99 | EDITOR:CHERUKU UPENDAR, | DATE : SATURDAY 12 AUGUST 2023 | PAGES:4, | RATE: Rs.5/-

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక : 99 | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | తేదీ : శనివారం 12 ఆగస్టు 2023 | పేజీలు : 4 | వెల : 5/-


## జూబ్లీహిల్స్ నుంచి పోటీకి అజార్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హీట్ రోజు రోజు పెరుగుతోంది. టికెట్ ఆశావాహులు తమ పార్టీ పెద్దలను ప్రసన్నం చేసు కునేందుకు ఓ వైపు ప్రయత్నాలు చేస్తూనే.. మరో వైపు నియోజకవర్గంల్లో యాక్టవ్ అయ్యారు.

మిగతా 2లో...

## అంతా సర్వేల మయం

### అభ్యర్థుల ఎంపికపై మూడు పార్టీలు కసరత్తు

### రిపోర్టులను అనుసరించే సిట్టింగులకు అవకాశం




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

వైపు ప్రజాకర్షక హామీలపై కసరత్తు చేస్తూనే తెలంగాణ రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల ఎంపికపై నజర్ పెట్టాయి. ఆగస్టు నెలాఖరు లేదా సెప్టెంబర్ మొదటి వారంలో అసెంబ్లీ ఎన్నికల కోసం తొలి జాబితాలను విడుదల చేయాలని తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అధినేతలు రెడీ అవుతున్నారు. ఇందుకు పార్టీలో అంతర్గతంగా బేరీజు వేసుకునే ప్రక్రియను కొనసాగిస్తూనే ప్రైవేటు సర్వేలను నమ్ముకుంటున్నారు. వివిధ అసెంబ్లీ స్థానాల నుంచి టిక్కెట్లు ఆశిస్తున్న నాయకుల జాబితాను సిద్ధం చేస్తున్న ప్రధాన పార్టీలు వారి ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. ఎన్నికల కమిటీలను నియమించుకున్న పార్టీలు.. ఆ కమిటీల ద్వారా నియోజకవర్గాల వారీగా ప్రజాకర్షణ వున్న నాయకుల జాబితాను సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే, తాము సిద్ధం చేసుకుంటున్న జాబితాలపై నిర్ణయం తీసుకునే క్రమంలో సొంత నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూనే ప్రజల్లో వారి మీద ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు పార్టీలు ప్రైవేటు సర్వే సంస్థలను నమ్ముకుంటున్నాయి. గత దశాబ్ద కాలంగా రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా సుపరిచితమైన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్

మిగతా 2 లో...

### మణిపూర్ మండుతుంటే..

## ప్రధాని జోకులా?

### రాహుల్ గాంధీ

### రెండు గంటల ప్రసంగంలో మణిపూర్ గురించి కేవలం రెండు నిమిషాలేనా?



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

నెలల తరబడి మణిపూర్ మండుతుంటే ఈ అంశంపై చర్చకు సమాధానమిచ్చే సందర్భంలో ప్రధాని నవ్వులు చిందిస్తూ, జోక్‌లు విసరడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ప్రధాని హౌదాకు ఇది తగదన్నారు. శుక్రవారం నాడిక్కడ ఎఐసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మణిపూర్‌లో భరత మాతను ప్రధాని మోడీ, హౌంమంత్రి

మిగతా 2లో...

### ముగిసిన పార్లమెంట్-

## ఉభయ సభల్లో 21 బిల్లులు ఆమోదం

### లోక్‌సభ 44 శాతం, రాజ్యసభ 63 శాతం



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. జూలై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు 23 రోజుల పాటు 17 సిట్టింగ్‌లు నిర్వహించి శుక్రవారం

మిగతా 2లో...

### ఐపిసి, సిఆర్‌పిసి చట్టాల స్థానంలో

## మూడు కొత్త చట్టాలు



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

మోడీ ప్రభుత్వం మూడు వివాదాస్పద కొత్త క్రిమినల్ బిల్లులను శుక్రవారం పార్లమెం టులో ప్రవేశపెట్టింది. నేర న్యాయ వ్యవస్థను సంస్కరించే క్రమంలో మూడు కొత్త బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన మోదీ ప్రభుత్వం దేశద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయిం జచిందని కేంద్ర హౌంమంత్రి అమిత్ షా శుక్రవారం (ఆగస్టు 11) పార్లమెంటులో ప్రకటించారు. వాస్తవానికి పేరులో రాజద్రోహం అన్న పదాన్ని తొలగించారే తప్ప అందులోని నిబంధనలకు మరిన్ని కోరలు తొడిగి మరింత క్రూరంగా మార్చారు. రాజద్రోహంపై అనేక విమర్శలు వచ్చినందున ఆ పేరును తొలగించినట్లుగా ఉంది. మూడు కొత్త బిల్లుల్లో భారతీయ శిక్షాస్మఅత్మి, 1860 స్థానే భారతీయ న్యాయ సంహిత బిల్లు2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్1898 స్థానే భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిల్లు 2023 , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872 స్థానే భారతీయ సాక్ష్యాధారాల బిల్లు, 2023 ను తీసుకొచ్చారు. "ఈ బ్రిటీష్ చట్టాలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడానికి మరియు రక్షించడానికి రూపొందిం చబడ్డాయి వాటి లక్ష్యం శిక్షిం

మిగతా 3లో...

### ఓటీటీలో

## ఆదిపురుష్




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటించిన రీసెంట్ మూవీ 'ఆదిపురుష్' ఎటువంటి గుట్టు చప్పుడు కాకుండా ఓటిటిలోకి వచ్చేసింది. మేకర్స్ దీనిపై ఎటువంటి ముందస్తు సమాచారం గానీ, ప్రమోషన్స్ కానీ చేయకుండా అర్ధరాత్రి నుంచి ప్రముఖ ఓటీటీ అమెజాన్ ప్రైమ్ లో 'ఆదిపురుష్' సినిమాని రిలీజ్ చేశారు. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ లో 'ఆదిపురుష్' తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే హిందీ భాషలో స్ట్రీమింగ్‌పై ఇంకా ఎటువంటి అప్డేట్ లేదు. హిందీ తప్ప మిగతా అన్ని

మిగతా 2లో...

### ఢిల్లీలో ఘనంగా తిరంగా ర్యాలీ

## దేశభక్తి ఉన్నప్పుడే దేశప్రగతి సాధ్యం

### - దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

దేశరాజధాని ఢిల్లీలో శుక్రవారం ఉదయం తిరంగా ర్యాలీ ఘనంగా జరిగింది. ప్రగతి మైదాన్ వద్ద కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో కేంద్రమంత్రులు, ఎంపీలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 15 ఆగస్టు నాడు దేశవ్యాప్తంగా అందరి ఇండ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు.. ఇలా ప్రతిచోటా జాతీయ జెండా ఎగరేయాలని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, దేశ ప్రజలను కోరారు. తెలుగు ప్రజలు కూడా తమ తమ ప్రాంతాల్లో జరిగే ఇలాంటి ర్యాలీల్లో స్వచ్ఛందంగా భాగస్వామ్యులై.. జాతీయభావనను

మిగతా 2లో...

### రూ.6210 కోట్లు

## ఆస్తి దానానికి త్యాగరాజన్ రెడీ



చెన్నై- ప్రభాత సూర్యుడు

ఈ రోజుల్లో సాధారణ జీవితం గడపడం చాలా అరుదు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఉన్నతంగా జీవించాలనే అనుకుంటారు. చేతిలో ఐఫోన్, ఖరీదైన కారు, ఇల్లు ఉండాలను కుంటారు. కానీ కోట్లకు పడగలెత్తిన ఓ వ్యక్తి కనీసం చేతిలో ఫోన్‌కూడా ఉపయోగించడంటే నమ్ముతారా? అంతేకాదు చిన్న ఇంట్లో ఉంటూ కేవలం ఐదు వేల డాలర్లు తన వద్ద ఉంచుకుని తన రూ.6210 కోట్లు ఆస్తిని పంచేశాడు. ఆయనే శ్రీరాం చిట్స్ అధినేత టి.త్యాగరాజన్. ఆయన ఎక్కువగా ప్రజల మధ్య జీవించడానికి ఇష్టపడతారు. కొన్నాళ్లుగా ఆయన హ్యుందాయ్ హ్యాచ్‌బ్యాక్ కారు వాడుతున్నారు. మొబైల్ ఫోన్ వ్యసనం అని దానిని వాడనని చెబుతారు. తనకు అప్పుడో ఇప్పుడో డబ్బు అవసరం లేదని చెబుతారు. శాస్త్రీయ సంగీతం వింటూ, పాశ్చాత్య వ్యాపార పత్రికలను గంట పాటు చదువుతూ ఉంటారు. ఏ వాహనం

మిగతా 3లో...



## 23న చంద్రుడికి చంద్రయాన్ సాఫ్ట్ ల్యాండింగ్

బెంగళూరు- ప్రభాత సూర్యుడు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ -3 జాబిల్లికి మరింత దగ్గరయ్యింది. ఈసారి వ్యోమనౌక కక్ష్య కొంచెం తగ్గించినట్లు ఇస్రో పేర్కొంది. దాని వలన ప్రస్తుతం చంద్రయాన్-3 వ్యోమనౌక.. చంద్రుడి ఉపరితలానికి కేవలం 1,437 కిలోమీటర్ల దూరంలో ఉంది. చంద్ర యాన్ 3 ని ప్రయోగించిన తరువాత సుమారు 24 రోజుల పాటు భూ కక్ష్యలోనే ఉంది. అప్పటి నుంచి దశల వారీగా కక్ష్యను

మిగతా 3లో...

# జూబ్లీహిల్స్ నుంచి పోటీకి అజార్

(మొదటిపేజీ తరువాయి)

దీంతో ఇప్పటికే రాజకీయ పార్టీల నేతలు వ్యక్తిగత ప్రచారాన్ని ముమ్మరం చేశారు. టీమిండియా మాజీ కెప్టెన్, హెచ్‌సీసీ మాజీ అధ్యక్షుడు అజారుద్దీన్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకీ సిద్ధం అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్న అజారుద్దీన్ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావిస్తున్నారు. అజారుద్దీన్ 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున పార్లమెంటు సభ్యునిగా ఉత్తరప్రదేశ్ లోని మురాదాబాద్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన విషయం తెలిసిందే. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నేతగా అసెంబ్లీకి ఎన్నికై సభలో అడుగుపెట్టాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ నియోజవర్గంలో యాక్టివ్ గా మారారు. అజారుద్దీన్ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల్లో కొన్ని రోజుల నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు.అనుచరులతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పర్యటన చేయడంతో రాజకీయ కాక పీక్స్ కు చేరింది. నియోజక వర్గంలో పర్యటించడమే కాకుండా ప్రజలు కొత్త ముఖాన్ని కోరుకుంటున్నారంటూ.. అజారుద్దీన్ ప్రకటన చేశారుదీంతో విష్ణువర్ధన్ రెడ్డి వర్సెస్ అజారుద్దీన్‌గా రాజకీయం టర్న్ తీసుకుంది. అజారుద్దీన్ తీరుపై విష్ణువర్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌తో తనకు 16 ఏళ్ల అనుబంధం ఉందని పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటన చేశారు. నియోజకవర్గ పర్యటనకు వచ్చిన అజారుద్దీన్ అనుచరులను విష్ణు వర్గం అడ్డుకుంది. విష్ణు కూడా పార్టీ హైకమాండ్‌పై కొన్నాళ్లుగా అసంతృప్తితో ఉన్నట్లుగా సమాచారం. ఇదే సమయంలో నియోజకవర్గంలో అజారుద్దీన్ పర్యటన అగ్గి రాజేసింది.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి పార్టీ టికెట్ ఆశించిన అజహరుద్దీన్ స్థానికులతో సమావేశమయ్యేందుకు నియోజకవర్గానికి రాగానే నిరసనను ఎదుర్కోవాల్సి వచ్చింది. రెహ్మత్ నగర్ ప్రాంతంలో అజారుద్దీన్ సభ నిర్వహిస్తున్నప్పుడు కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి మద్దతుదారులు కొందరు నిరసనకు దిగారు. తాజాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అజారుద్దీన్ పర్యటించడంతో కొత్త వివాదం తెరమీదికి వచ్చింది. ఇది ఒకే పార్టీలోని మరో వర్గాన్ని రెచ్చగొట్టినట్లుగా మారింది.నియోజకవర్గంలోని రెహమత్ నగర్‌లో ఆ పార్టీ నేత, టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్ తన అనుచరులతో కలిసి ఓ సభను ఏర్పాటు చేశారు. ఆ సభను పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు నిరసన వ్యక్తం చేస్తూ అడ్డుకున్నారు. తమ నియోజకవర్గంలో మీ ప్రచారం ఏంటని అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నియోజకవర్గంలో ఎలా పర్యటిస్తారని ప్రశ్నించారు. దీంతో ఇద్దరు నేతల అనుచరుల మధ్య తోపులాట జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు వారిని చెదరగొట్టారు. మరోవైపు ఈ సారి ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున అజారుద్దీన్ పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.జూబ్లీహిల్స్ నుంచి అజారుద్దీన్ బరిలోకి దిగుతారనే ప్రచారానికి బలం చేకూరుస్తూ.. బుధవారం మొదటిసారి సోమాజిగూడ, ఎర్రగడ్డ, బోరబండ డివిజన్లలో పర్యటించారు. ముందుగా ఎల్లారెడ్డిగూడలో కాంగ్రెస్ అధిష్టానం చేపట్టిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కాసేపు ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ నుంచి కొత్త ముఖాన్ని కోరుకుంటున్నారని ఈ సందర్భంలో వ్యాఖ్యలు చేశారు. ఇదే విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు తాను ప్రయత్నిస్తానని అన్నారు. అందులో భాగంగానే తాను ఇక్కడ పర్యటన చేస్తున్నట్లుగా అజారుద్దీన్ ప్రకటించారు. మరి అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందో వేచి చూడాలి.

### ఢిల్లీలో ఘనంగా తిరంగా ర్యాలీ

# దేశభక్తి ఉన్నప్పుడే దేశప్రగతి సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రదర్శించాలని కిషన్ రెడ్డి కోరారు. అంతకు ముందు, భారత ఉపరాష్ట్రతి శ్రీ జగదీప్ ధన్కర్ మాట్లాడుతూ.. వ్యక్తిగత అభిప్రాయాలు, కుల, మత, ప్రాంత అభిప్రాయ భేదాలకన్నా..జాతీయ భావనే అత్యుత్తమం అని అన్నారు. ప్రతి ఒక్కరూ..నా దేశం అని భావించినపుడే.. దేశ ప్రగతి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకున్నప్పుడే.. మన స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలను చేరుకోగలమన్నారు.

అనంతరం ఉపరాష్ట్రపతి జెండా ఊపి.. తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ప్రగతి మైదాన్ లో ప్రారంభమైన ఈ 'తిరంగా బైక్ ర్యాలీ'.. ప్రగతి మైదాన్ టన్నెల్ – ఇండియా గేట్ సర్కిల్ గుండా కొనసాగి.. మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియం గేట్ నెంబర్ 1 వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో.. పీయూష్ గోయల్, అనురాగ్ ఠాకూర్, గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, మీనాక్షి లేఖితోపాటు పలువురు.. కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేవైఎం కార్యకర్తలు, ఢిల్లీలోని వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అంతా సర్వేల మయం

(మొదటిపేజీ తరువాయి)

కిశోర్‌కు చెందిన ఐ-ప్యాక్ సంస్థ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషించే పరిస్థితి కనిపిస్తోంది. పీకే ఐ-ప్యాక్ సంస్థతోపాటు మరిన్ని సర్వే సంస్థలు కూడా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి.ముందుగా చెప్పుకోవాలంటే అధికార భారత రాష్ట్ర సమితి గురించి చెప్పుకోవాలి. అధికారంలో వున్నందున ఇంటెలిజెన్స్ వ్యవస్థల ద్వారా రిపోర్టులు తీసుకోవడం సహజమే. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఇప్పటికే పలు మార్లు ఇంటెలిజెన్స్ రిపోర్టులు తెప్పించుకున్న బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ఇంకోవైపు ఐ-ప్యాక్ సంస్థతో కూడా సర్వేలు చేయించుకుంటున్నారు. ఇంటెల్ నివేదికలతోపాటు ఐ-ప్యాక్ సర్వే రిపోర్టును పోల్చుకుంటూ సిట్టింగు ఎమ్మెల్యేలకే మళ్ళీ అవకాశమివ్వాలా లేక కొత్త వారిని ఎంపిక చేసుకోవాలా అన్నది తేల్చబోతున్నారు కేసీఆర్. మూడు నెలల క్రితం ఐ-ప్యాక్ సంస్థ ఇచ్చిన నివేదిక మేరకు 40 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లోను, పార్టీ శ్రేణుల్లోను అసంతృప్తి వుందన్న అంశాన్ని గ్రహించిన కేసీఆర్.. వారి నడవడికను మార్చుకోవాల్సిందిగా హెచ్చరించారు. మార్చుకుని ప్రజలకు సన్నిహితం కాకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లుండవని కూడా ప్రకటించారు. నిజానికి దాదాపు ఏడాది క్రితం కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా మార్చే క్రమంలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సిట్టింగులందరికీ మళ్ళీ టిక్కెట్ ఇస్తానంటూ కీలక ప్రకటన చేశారాయన. దాంతో వందకుపైగా వున్న అధికార బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలంతా తమకు టికెట్ ఖాయమని తమతమ నియోజకవర్గాల్లో ప్రచారం మొదలు పెట్టారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. మూడు, నాలుగు నెలల క్రితం సుమారు 40 మంది ఎమ్మెల్యేలపై ప్రజల్లో నెగెటివ్ టాక్ వుందంటూ ఐ-ప్యాక్ సంస్థ సర్వే రిపోర్టును కేసీఆర్‌కు అందజేసింది. దాంతో వారికే మళ్ళీ టికెట్ ఇస్తే పార్టీ పుట్టి మునుగుతుందన్న భావన కేసీఆర్‌లో మొదలైంది. దాంతో నెగెటివ్ రిపోర్టు వచ్చిన వారిని పిలిపించుకుని తాను స్వయంగా కొందరికీ, తన తనయుడు కేటీఆర్ ద్వారా మరి కొందరికి ప్రవర్తన మార్చుకోవాలని హితోపదేశం చేశారు. ఈక్రమంలో గెలుపు గుర్రాల తొలి జాబితాను 2018 లాగే చాలా ముందుగా ప్రకటించాలని భావిస్తున్న కేసీఆర్.. పాజిటివ్ రిపోర్టు వుండి, తప్పకుండా గెలుస్తారన్న సిట్టింగులకు తిరిగి టికెట్లిస్తూ మొదటి లిస్టును విడుదల చేయాలని తలపెట్టినట్లు తెలుస్తోంది. ఓ కథనం ప్రకారం 80 మందితో బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితా ఆగస్టు చివరి వారంలోగానీ, సెప్టెంబర్ తొలివారంలోగానీ విడుదల చేస్తారని ప్రచారం జరుగుతోంది.ఇక ఇటీవల దూకుడు పెంచిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు సైతం అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ముమ్మరం చేశారు. ఏకంగా 26 మందితో జంబో ఎన్నికల కమిటీని నియమించింది కాంగ్రెస్ అధిష్టానం. కీలక నేతలందరికీ ఇందులో చోటు కల్పించారు. ఈ ఎన్నికల కమిటీ ఇపుడు నియోజకవర్గాల వారీగా టికెట్లను ఆశిస్తున్న నాయకుల జాబితాను రెడీ చేస్తోంది. ఇందులో ఎన్నికల కమిటీలో ఏకాభిప్రాయం కుదిరిన వారితో తొలి జాబితా విడుదల చేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావు ఠాక్రే ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీనిపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్ శాసనసభాపక్షం నేత మల్లు భట్టి విక్రమార్క, కీలక నేతలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వి.హనుమంతరావు తదితరులు సమ్మతించిన నేపథ్యంలో తొలి జాబితాపై రాష్ట్ర ఎన్నికల కమిటీ ఎక్సర్‌సైజ్ చేస్తోంది. ఇదిలా వుండగా కర్నాటక ఫార్ములాతో తెలంగాణాలోను పాగా వేయాలని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక వధేరాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరు చెరో సర్వే సంస్థ ద్వారా తెలంగాణలో టికెట్ ఆశావహులపై సర్వే చేయిస్తున్నారు. వీరిద్దరి సర్వేలతోపాటు టీపీసీసీ ఎన్నికల కమిటీ చేస్తున్న కసరత్తులో ఏకాభిప్రాయం కుదిరిన వారితో అభ్యర్థుల తొలి లిస్టు విడుదలవుతుందని గాంధీభవన్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. కనీసం 40 మందితో తొలి జాబితాలను ఆగస్టు నెలాఖరులో విడుదల చేయాలని మాణిక్ రావు ఠాక్రే, రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఇక రెండు, మూడు నెలలుగా కాస్త స్తబ్ధుగా కనిపించిన భారతీయ జనతా పార్టీ కూడా తెలంగాణలో గేరు మార్చింది. బీజేపీ అధినాయకత్వం కూడా తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా టీ.బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, ఎన్నికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్‌లతో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తరచూ సమావేశమవుతున్నారు. ఇదివరకే తెలంగాణ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు తరుణ్ ఛుగ్, సునీల్ బన్సల్‌లను ఇంఛార్జిలుగా నియమించుకున్న బీజేపీ.. తాజాగా ఎన్నికల ప్రిపరేషన్‌ను అన్ని విధాలా కోఆర్డినేట్ చేసేందుకు సీనియర్ నేత ప్రకాశ్ జవదేకర్‌ను కూడా తెలంగాణకు పంపింది. ప్రకాశ్ జవదేకర్ గతంలో సుదీర్ఘ కాలం తెలంగాణ వ్యవహారాలను పర్యవేక్షించారు. తెలంగాణపై కూడా ఆయనకు పూర్తి పట్టుంది. ఉద్యమకాలంలో ఆయన తెలంగాణ బీజేపీ ఇంఛార్జిగా వున్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రకాశ్ జవదేకర్‌ని డిప్యూట్ చేసింది బీజేపీ హైకమాండ్. దానికి తోడు అభ్యర్థుల జాబితా ప్రిపరేషన్ బాధ్యతలను రాష్ట్ర స్థాయిలో అయిదుగురు కీలక నేతలకు ఇచ్చిందని కూడా ప్రచారం జరుగుతోంది. ముందుగా ఈ అయిదుగురు నేతల మధ్య ఏకాభిప్రాయం కుదిరిన వారితో తొలి జాబితా విడుదల చేసేందుకు బీజేపీ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. జి.కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, బండి సంజయ్ కుమార్, డి.కే.అరుణ, డా.కే.లక్ష్మణ్‌ల బృందం మధ్య కుదిరిన ఏకాభిప్రాయం మేరకు తొలి జాబితా రానున్నది. ఇక సంఘ్ పరివార్ తరపున రాష్ట్రంలో గ్రౌండ్ పరిస్థితిని అంచనా వేసేందుకు సుమారు 500 మంది రెండు నెలల క్రితమే రాష్ట్రవ్యాప్తంగా కింది స్థాయిలో పర్యటించినట్లు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. వీరంతా సంఘ్ పరివార్‌లోని వివిధ సంస్థల్లో పూర్తి సమయ కార్యకర్తలని, వారిచ్చే నివేదిక ఖరాఖండిగా వుంటుందని కూడా పార్టీవర్గాలంటున్నాయి. వీరిచ్చిన రిపోర్టుల ఆధారంగా ప్రకాశ్ జవదేకర్ డైరెక్షన్‌లో అభ్యర్థుల ఎంపిక జరుగుతందంటున్నారు. వీలైనంత త్వరగా తొలి జాబితా విడుదల చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోంది

## ముగిసిన పార్లమెంట్- ఉభయ సభల్లో

# 21 బిల్లులు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

ముగిశాయి. లోక్‌సభలో 15 బిల్లులు రాజ్యసభలో ఐదు బిల్లులు ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 20 బిల్లులు, రాజ్యసభలో 23 బిల్లులు ఆమోదం పొందాయి. ఈ సమావేశాల్లో ఉభయ సభల్లో మొత్తం 21 బిల్లులు ఆమోదం పొందాయి. ఉభయ సభల్లో ఒక్కో బిల్లును ఉపసంహరించుకున్నారు. ఢిల్లీ బిల్లు, అటవీ సంరక్షణ బిల్లు, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, సినిమాటోగ్రాఫ్ బిల్లు, మల్టీ స్టేట్ కోఆపరేటివ్ స్కొటీ బిల్లు, జీవ వైవిధ్య బిల్లు, ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ బిల్లు, జనవిశ్వాస్ బిల్లు, జనన, మరణాల నమోదు బిల్లు, మధ్యవర్తిత్వ బిల్లు తదితర బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం పొందాయి. లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోరు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై 20 గంటల పాటు చర్చ జరిగింది. మొత్తం ఏడుగురు మంత్రులతో సహా 58 మంది సభ్యులు చర్చలో పాల్గన్నారు. మూజువాణి ఓటుతో తీర్మానాన్ని సభ తిరస్కరించింది. లోక్‌సభ కార్యకలాపాలు 44 శాతం జరగగా, రాజ్యసభ కార్యకలాపాలు 63 శాతం జరిగాయి.

**ఆప్ ఎంపి రాఘవ్ చద్దా సస్పెన్షన్**

రాజ్యసభ ప్రారంభం కాగానే పదవీ విరమణ చేయనున్న గుజరాత్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులకు వీడ్కోలు సభ జరిగింది. రాజ్యసభ నుంచి ఆప్ ఎంపి రాఘవ్ చద్దాను సస్పెండ్ చేశారు. ఆయనను సస్పెండ్ చేయాలని సభా నాయకుడు, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ తీర్మానం ప్రవేశపెట్టారు. దాన్ని సభలో మూజువాణి ఓటుతో ఆమోదించారు. ఆప్ ఎంపి సంజరు సింగ్‌పై వచ్చిన ఫిర్యాదులపై ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం తీసుకునే వరకు ఆయన సస్పెన్షన్ వ్యవధిని పొడిగించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల తరువాత లోక్‌సభ సమావేశాలను ప్రతిపక్షాలు బహిష్కరించాయి. కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన 23 పార్టీలు, 142 మంది ఎంపిలు లోక్‌సభ కార్యక్రమాలను బహిష్కరించారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆతిథ్యాన్ని కూడా తిరస్కరించారు. అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్ రద్దు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఎంపిలు లేఖ రాశారు. శుక్రవారం పార్లమెంట్ ఆవరణంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అధిర్ రంజన్ చౌదరి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. సస్పెన్షన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు పాల్గన్నారు. పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని ఖర్గే విమర్శించారు. ఎంపిలను సస్పెండ్ చేస్తున్నారని, గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని పేర్కొన్నారు. సస్పెన్షన్ తరువాత పార్లమెంటరీ కమిటీ సమావేశాలకు సభ్యులు హాజరుకాకుండా ప్రివిలేజ్ కమిటీకి పంపుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ చట్ట విరుద్ధమైన చర్యలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు పోరాడుతూనే ఉంటాయన్నారు.

# ఓటీటీలో ఆదిపురుష్

(మొదటిపేజీ తరువాయి)

భాషల్లో ఈ సినిమాని అమెజాన్ ప్రైమ్ స్ట్రీమింగ్ కి అందుబాటులోకి తీసుకొచ్చింది. మరో షాకింగ్ న్యూస్ ఏంటంటే, సినిమా ఫ్రీగా కాకుండా రెంటల్ విధానంలో స్ట్రీమింగ్ అవుతోంది.'ఆదిపురుష్'ని అమెజాన్ ప్రైమ్ లో చూడాలంటే సబ్స్క్రిప్షన్ తో పాటు అదనంగా రూ.279 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఉచితంగా చూడాలంటే మరో వారం రోజులు ఆగాల్సిందే. వచ్చే వారం నుంచి ఫ్రీ స్ట్రీమింగ్ ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నిజానికి థియేటర్స్ లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ టాక్ ని సొంతం చేసుకుంది. అయినా కూడా ఇప్పుడు ఓటీటీలో ఫ్రీగా కాకుండా రెంటల్ విధానంలో స్ట్రీమింగ్ కి అందుబాటులోకి తీసుకురావడం గమనార్హం. రిలీజ్ కు ముందు 'ఆదిపురుష్' పై ఓ రేంజ్ లో హై క్రియేట్ అవడంతో అమెజాన్ ప్రైమ్ సంస్థ ఈ సినిమా డిజిటల్ రైట్స్ ని సుమారు రూ.250 కోట్లకు కొనుగోలు చేసినట్లు ప్రచారం జరిగింది. కానీ భారీ అంచనాలతో థియేటర్స్ లోకి వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు.రామాయణం ఇతిహాసం ఆధారంగా రూపొందిన ఈ సినిమాను బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కించారు. రెట్రో ఫైల్స్ సమర్పణలో సుమారు రూ.500 కోట్ల భారీ బడ్జెట్ తో టి సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మించారు. సినిమాలో శ్రీరాముడిగా ప్రభాస్, జానకి దేవికా కృతి సనన్ నటించారు. ఇక రావణుడిగా బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీ ఖాన్ నటించగా, హనుమంతుడిగా దేవదత్తా నగే, లక్ష్మణుడిగా సన్నిసింగ్ కనిపించారు. జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మొదటి మూడు రోజుల్లో రూ.350 కోట్లకు పైగా కలెక్షన్స్ ని అందుకుంది. ఆ తర్వాత నుంచి ఒక్కసారిగా కలెక్షన్స్ భారీగా పడిపోయాయి. దీంతో ఈ ఏడాది నిర్మాతలకు నష్టాలను మిగిల్చిన సినిమాలో 'ఆదిపురుష్' కూడా ఒకటిగా నిలిచింది.సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్, రావణాసురుడి పాత్రతో పాటు ఇతర పాత్రల లుక్స్ పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అంతేకాదు రామాయణాన్ని వక్రీకరించారంటూ, హిందువుల మనోభావాన్ని దెబ్బతీసారంటూ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం చిత్ర బృందంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విడుదలకు ముందు నుంచే ఈ సినిమా ఎన్నో వివాదాలను ఎదుర్కొంది. 'సాహో', 'రాధే శ్యామ్' లాంటి బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ తో తీవ్ర నిరాశలో ఉన్న ప్రభాస్ ఫ్యాన్స్ ను 'ఆదిపురుష్' మరోసారి డిసప్పాయింట్ చేసిందనే చెప్పాలి.

## మణిపూర్ మండుతుంటే..

# ప్రధాని జోకులా?

(మొదటిపేజీ తరువాయి)

అమిత్ షాలే హత్య చేశారన్న తన వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు. "పార్లమెంటులో ప్రధానమంత్రి 2ణ13 గంటల సేపు ఇచ్చిన సమాధానంలో . మణిపూర్‌పై రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడారు. రాష్ట్రాన్ని, అక్కడి మహిళలను ప్రధాని "ఎగతాళి" చేశారు. మణిపూర్ నెలల తరబడి మండుతోంది. ప్రజలు విలువైన ప్రాణాలు కోల్పోయారు. అత్యాచారాలు జరిగాయి. కానీ ప్రధాని మాత్రం నవ్వులు చిందిస్తూ, జోకులు విసిరారు. ఇది ఆయనకు తగదు" అని రాహుల్ విమర్శించారు. మణిపూర్ ఘర్షణలను ఆర్మీ కేవలం రెండు రోజుల్లో నిలిపివేయగలదన్నారు. కానీ మణిపూర్ రగులుతూనే ఉండాలని ప్రధాని కోరుకున్నారని, మంటలను చల్లార్చే ప్రయత్నం చేయలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌ను సైన్యం అదుపులోకి తీసుకోవాలని తాను కోరినప్పుడు బిజెపి తనను విమర్శించిందని అన్నారు. మొదటిసారిగా, భరత మాత అనే పదాన్ని పార్లమెంట్ నుండి బహిష్కరించారు. ఇది దేశాన్ని అవమానించడమే. నేను చెప్పింది తప్పా? ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా, ఆప్యాయతతో జీవించే భారతదేశ ఆలోచన అయిన భరత మాత మణిపూర్‌లో హత్యకు గురైంది, ఇది వాస్తవం" అని రాహుల్ గాంధీ అన్నారు.

తాను గత 19 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. అన్ని రాష్ట్రాలకు వెళ్లాను. కానీ మణిపూర్‌లో చూసిన వాటిని ఎక్కడా చూడలేదన్నారు. మెయితీ ప్రాంతానికి మేము వెళ్లినప్పుడు, మా భద్రతావలయంలో కుకీ తెగకు చెందినవారు ఎవరూ లేకుండా చూడాలని చెప్పారని, కుకీ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ నాయకుడు చెప్పారు. మణిపూర్‌ను కుకీ, మెయితీగా విభజించారు. మణిపూర్ ఓ రాష్ట్రంగా ఉనికిలో లేదు. ఇదే తాను పార్లమెంట్‌లో చెప్పానని రాహుల్ అన్నారు. మీడియాను వారు (కేంద్రం) అదుపులో పెట్టుకున్నారు. రాజ్యసభ, లోక్‌సభ టివిని కూడా వారే నియంత్రిస్తున్నారని అన్నారు. భరతమాతపై ఎక్కడ దాడి జరిగినా అక్కడ తాను ఉంటానని రాహుల్ చెప్పారు.

## క్షేత్ర స్థాయి ఆడిట్‌లో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీధర్



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** అసంక్రమిత వ్యాధుల మరియు వివిధ ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలు తీరును లబ్దిదారుల ఇంటి వద్ద కలిసి బిపి,షుగర్ వ్యాధి ఉన్నవారికి, అసంక్రమిక వ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రభుత్వం అందజేస్తున్న కాంబినేషన్ మందులు, ఈ మందులను భద్రపరచడానికి వ్యాధి గ్రస్తులకు అందించిన కిట్ బ్యాగ్స్ రోగులకు సరిగా పంపిణి జగినదా, లేదా అని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ క్షేత్ర స్థాయి ఆడిట్ లో భాగంగా జగిత్యాల మండలం పోతారం గ్రామంలోలబ్దిదారులను వారి ఇంటివద్దకు వెళ్లి అడిగి తెలుసుకుంటున్నారు. అదేమాదిరిగా గర్భవతులకు అందించే పోషకాహార కిట్స్ పంపిణి, వాటి వినియోగం, పిల్లల వ్యాధినిరోధక టీకాలు తీసుకున్న వివరాలు క్షేత్రస్థాయిలో పర్యటనలో తెలుసుకోన్నారు.సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేయగా, సిబ్బందిని అభినందిస్తూ సేవలు ఇలాగే కొనసాగించాలని జిల్లా వైద్యాధికారి తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి స్వామి, జిల్లా అసంక్రమిత వ్యాధుల కోఆర్డినేటర్ మురళి మరియు స్థానిక ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు గౌరవాన్ని పెంచాలి

### జిల్లా ఎస్పీ భాస్కర్



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** డిపార్ట్మెంట్ లో పారదర్శకంగా విధులు నిర్వహించి పోలీసు గౌరవాన్ని పెంచాలని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ అన్నారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మనోహర్ కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించిన సందర్భంగా శుక్రవారంనాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నంను అలంకరించారు. మనోహర్‌కు ఎస్పీ తోపాటు తోటి డిపార్ట్మెంట్, స్నేహితులు పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటస్వామి, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ పాల్గొన్నారు.

## కల్తీ పాల గుట్టు రట్టు



**యాదాద్రి- ప్రభాత సూర్యుడు :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామంలో కల్తీ పాలు తయారు చేస్తున్నారన్న సమాచారంతో ఎస్వోటీ పోలీసులు దాడులు చేసారు. స్థానిక పాల వ్యాపారి కండ్ల కట్ట మల్లారెడ్డి నీ అదుపు లోకి తీసుకున్నారు. 60 లీటర్ల కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు. 500 మి.లీ హైడ్రోజన్ పెరాక్సైడ్, 4 కేజీ ల దోల్బార్ స్కిమ్ పాల పౌడర్ ను స్వాధీనం చేసుకొని నిందితుడి నీ స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఏడేళ్ల బాలికపై తండ్రీకొడుకుల అత్యాచారం

**మేడ్చల్ ప్రభాత సూర్యుడు :** పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిదిలోని కొంపల్లిలో దారుణం జరిగింది. 7ఏళ్ల పాపపై మొబైల్ ఫోన్ ఆశచూపి తండ్రి కొడుకులు అత్యాచారం చేసారు. బ్రతుకు దెరువు కు హైదరాబాద్ కి వచ్చి,కొంపల్లి లో నివాసముంటు కూలీ పని చేసుకునే బాబు, రేఖ లకు 7ఏళ్ల పాప ఉంది. రోజు లాగానే అమ్మాయిని ఇంటి వద్ద వదిలి పనికి వెళ్లి సాయంత్రం వచ్చి చూడగా వారి పాప రక్తం మరకలతో కడుపు నొప్పి అని బాధ పడుతుండటం తో పాటు జరిగిన విషయం తల్లి తండ్రులకు చెప్పింది బాలిక. వీరి ఇంటి పక్కనే ఉంటున్న నిందితులు...తండ్రి శివకుమాం (45).కొడుకు సామిల్ (18), ఇద్దరు బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో అఘాయిత్యానికి పాల్పడ్డారనీ అమ్మాయి తల్లి తండ్రులకు తెలిపింది. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా అమ్మాయి పై బలాత్కారం జరిగిందని, మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రి కి తీసుకెళ్ళిండని చెప్పగా ...ఉస్మానియా కు తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రస్తుతానికి వారి పాప ఆసుపత్రిలో ఉందని, ఇలాంటి దారుణానికి వొడికట్టిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు రి తల్లి తండ్రులు. పెట్ బషీరాబాద్ పోలీసులు, పాప తల్లితండ్రుల పిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# క్విట్ ఇండియా ఉద్యమం పై విద్యార్థులకు అవగాహన



**కమాన్ పూర్ -- ప్రభాత సూర్యుడు :** రామగుండం కార్పొరేషన్ లోని శ్రీరామ విద్యానికేతన్ అడ్డగుంటపల్లిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. శాంతి స్థాపన కోసం అలుపెరుగని సైనికుడిలా పనిచేస్తున్న నేషనల్ యూత్ ప్రాజెక్ట కోఆర్డినేటర్ యాదవ రాజు అధ్యక్షతన తన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజికవేత్త. వ్యక్తిత్వ విక్యాస శిక్షకులు. తెలంగాణ ఉద్యమ నేత దళితరత్న దేవీ లక్ష్మీనరసయ్య... మాట్లాడుతూ విద్యార్థులకు అహింసా మార్గమే ఈ దేశానికి రక్షణ ఎంతోమంది పోరాడిన ఇంతమంది జీవితాలు త్యాగం చేసిన శాంతి అహింసమార్గం ద్వారానే బ్రిటిష్ వారిని వెలగట్టడం జరిగిందని.. క్విట్ ఇండియా ఉద్యమమును స్ఫూర్తిగా తీసుకొని మీలో కూడా బద్ధకాన్ని సోమరితనాన్ని వదిలివేసి బాగా చదువుకోవాలని గొప్ప వాళ్ళ స్ఫూర్తి గా చదవాలని చెప్పడం జరిగింది. ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని వారి గురించి కూడా తెలియజేయడం జరిగింది. ముందుగా అమరుడైన ప్రజాయుద్ధనౌక గద్దర్ ఫోటోకు నివాళులర్పిస్తూ ఆయన గురించి కూడా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాని. స్నేహ సాహితీ గ్రంథాలయం ఏలేశ్వరం వెంకటేష్. శ్రీరామ విద్యానికేతన్ కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు జ్యోతి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" బైక్ ర్యాలీ

**కరీంనగర్ -- ప్రభాత సూర్యుడు :** భారతీయ తపాల శాఖ కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో నగరంలో గురువారం హర్ ఘర్ తిరంగా -2 పేరిట బైక్ ర్యాలీ నిర్వహించారు. టవర్ సర్కిల్ ప్రాంతంలోని హెడ్ పోస్టాఫీసు వద్ద తిరంగా బైక్ ర్యాలీని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరి ంటెండెంట్ కె.శివాజి ప్రారంభించి మాట్లాడారు. భారత 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత తపాల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా-2 పేరిట జాతీయ జెండాలను విక్రయించాలని నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా ఆఫ్లైన్, ఆన్లైన్ ద్వారా జాతీయ జెండాలను విక్రయిస్తున్నామన్నారు. ప్రజల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించామని అన్నారు. కరీంనగర్ డివిజన్ పరిధిలో 50వేల జాతీయ జెండాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే డిమాండ్ను బట్టి జాతీయ జెండాలను ఇంకా తెప్పిస్తామన్నారు. ప్రతి పోస్టాఫీసులో జాతీయ జెండాలు విక్రయిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఎస్పీ శివాజీ కోరారు. కరీంనగర్ హెడ్ పోస్టాఫీసు వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ టవర్ సర్కిల్ మీదుగా, కార్ఖానగడ్డ గాంధీ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, కోర్టు చౌరస్తా మీదుగా తెలంగాణ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్ నుంచి కలెక్టర్ క్యాంప్ ఆఫీసు మీదుగా తిరిగి పోస్టాఫీసు వరకు కొనసాగింది. పోస్టల్ ఉద్యోగులు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఏఎస్పీ కిరణ్ కుమార్ రెడ్డి, ఐపీవోలు చంద్రమోహన్, శ్రీనాథ్ రెడ్డి, రాజు, పోస్టుమాస్టర్ పవన్ కుమార్, పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి ప్రత్యేక అధికారులు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాతే పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి మంత్రి తలసాని సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహలక్ష్మి పథకంపై నగర ప్రజాప్రతినిధులతో చర్చించారు. సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు గృహలక్ష్మి పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈ కార్యక్రమం కింద ఒక్కో నియోజక వర్గంలో 3 వేల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు వివరించారు. గృహలక్ష్మి పథకం నిరంతర కార్యక్రమం అని అర్హులైన వారికి గుర్తించేందుకు ప్రతి నియోజక వర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారిని గుర్తించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. నగరంలో ఇండ్లు నిర్మించుకునేందుకు ఖాళీ స్థలాలు లేవని ప్రస్తుతం ఉన్న ఇంటిపై మరో నిర్మాణం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ వియాన్ని గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో చర్చిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, ఎమ్మెల్సీలు ప్రభాకర్ రావు, సురభి వాణిదేవి, రహ్మత్ బేగ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మాగంటి గోపినాద్, కాలేరు వెంకటేష్, కౌసర్ మోయినోద్దిన్, బలాల, మోజం ఖాన్, ముంతాజ్ ఖాన్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ స్నేహ శబరీష్ ఐఏఎస్, పీడీ సౌజన్య, వివిధ నియోజకవర్గాలకు చెందిన నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. భుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి సచివాలయంలో నగర బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి, ప్రభాకర్ రావు, కార్పోరేషన్ చైర్మన్ లు ఎర్రోళ్ల శ్రీనివాస్, గజ్జెల నగేష్, నియోజకవర్గ ఇంచార్జీలు ఆనంద్ గౌడ్, నందు బిలాల్, బాక్రి, ఆజం అలీ, రాంరెడ్డి, సలా ఉద్దిన్ లోది, శ్యాంసుందర్ రెడ్డి, జీవన్ సింగ్, మాజీ కార్పొరేటర్ లు ఆకుల రూప, మమతా సంతోష్ గుప్తా, పరమేశ్వరి సింగ్, నివేదిత తదితరులు పాల్గొన్నారు

## రాజేశ్వర్ రావుకు మంత్రి వేముల శుభాకాంక్షలు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు శుక్రవారం నాడు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మంత్రుల నివాస సముదాయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు కు మంత్రి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గారు తనపై ఉంచిన బాధ్యతలు గుర్తెరిగి నమ్మకాన్ని నిలిపేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహాచార్యులు,బిఆర్ఎస్ఎల్పి ఇంచార్జి రమేష్ రెడ్డి ఉన్నారు.



## డేలివరీ బాయ్ కేసుకు నాకు సంబంధం లేదు

### ఎమ్మెల్యే సోదరుడు

**మేడ్చల్ ప్రభాత సూర్యుడు :** డెలివరీ కాసేపు లేట్ అయినందుకు బాయ్ ని గదిలో బంధించి చితక్కొట్టిన ఘటనలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సోదరుడు కేపీ విశాల్ గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. అసలేం జరిగిందంటే..హైదరాబాద్ బోరబండకు చెందిన షేక్ రహన్ ఫయాజ్ గత ఆరు నెలలుగా అమెజాన్ లోని డెలివరీ బాయ్ గా పని చేస్తున్నాడు. ఈ నెల 5న కుత్బుల్లాపూర్ గ్రామంలోని కేపీ విశాల్ గౌడ్ కు చెందిన వస్తువు డెలివరీ చేయడానికి వచ్చిన ఫయాజ్...అడ్రస్ తెలియకపోవడంతో ఆ ప్రాంత వాసులను అడ్రస్ కనుక్కని డెలివరీ చేసేందుకు కాసేపు ఆలస్యం అయింది. దాంతో లేట్ ఎందుకు అయిందంటూ..ఆ డెలివరీ బాయ్ ని ఇంట్లోని ఓ గదిలో బంధించి సుమారు ఏడుగురు స్నేహితులతో కలిసి కేపీ విశాల్ గౌడ్ అతన్ని క్రికెట్ బ్యాట్స్ తో అతన్ని చితక్కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ అతను జీడిమెట్ల పీఎస్ కు చేరుకుని ఓ సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయలేదు. దాంతో బాధితుడు చేసేదేమీ లేక స్నేహితుల సాయంతో సొంత ఊరు నాందేడ్ వెళ్లి ఫయాజ్ చికిత్స పొందాడు. అనంతరం హైదరాబాద్ కు వచ్చిన ఫయాజ్ కొంతమంది రాజకీయ నాయకులకు విషయం తెలపగ...వారు సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్రను కలిసి విషయం చెప్పారు. దాంతో సీపీ ఆదేశాల మేరకు జీడిమెట్ల పోలీసులు విశాల్ మరియు మరో ఏడుగురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. దానిపై విశాల్ స్పందిస్తూ...అసలు ఈ గొడవకు తమకు ఏమి సంబంధం లేదంటూ...కావాలని కొంతమంది తమ కుటుంబంపై బురద చల్లేందుకు యత్నిస్తున్నారని వాపోయారు. రాజకీయ కారణాలతో ఇలాంటి చిల్లర పనులు ఆ డెలివరీ బాయ్ తో కొంతమంది చేయిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసులే ఈ కేసును పుర్తి స్థాయిలో విచారం జరపాలని కోరారు.

## మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ రిలే నిరాహార దీక్ష

**రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు :** రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ నేతలు రిలే నిరాహార దీక్షకు దిగారు.పెంచిన అధిక ఇంటి పనులను తగ్గించాలంటే రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పనుల బాధలు అధికంగా ఉందంటూ గతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే తగ్గిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు చేయలేదని ఈరోజు దీక్షకు కూర్చున్నారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి లో లేని పనుల విధానం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉందని అన్నారు. 120 గజాల స్థలంలోని ఇండ్లకు వేల రూపాయలు పనులు విధిస్తున్నారు. పేద నిరుపేద మధ్య తరగతి కుటుంబాలకు పాత కొత్త కాలనీలకు జిహెచ్ఎంసి వసూలు చేస్తున్న పండు విధానానికి అదనంగా 50% ఎక్కువ వేస్తున్నారని ఆందోళన చేపట్టారు. ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులను మీర్ పేట్ పోలీసులు అరెస్టు చేసారు.

## శోభారాణిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** ఇటీవల తెలంగాణా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయిన బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సన్మానించారు.. జగి త్యాలలోని శోభారాణి ఇంటికీ వెల్లిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ముంజాల రఘువీర్ గౌడ్, పోతునుక మహేష్, తోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215